
నామినేషన్ వేస్తున్న గొడుగు సతీష్


చెల్పూరి శివకృష్ణ


పెండెల దేవరాజు


పసల దేవిడ్‌రాజ్


అల్లకొండ స్రవంతి


దొమ్మాటి రవీందర్


గోపిదాసు రజిని

చివరి రోజు నామినేషన్ల జోరు

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల గడువు శుక్రవారం ముగిసింది. చివరి రోజు కావడంతో పలు పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు పెద్ద ఎత్తున నామినేషన్ వేశారు.

- భూపాలపల్లి అర్బన్

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ములుగు రూరల్: ములుగు పట్టణ కేంద్రంలో నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ సాయి కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 09 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

రేగొండ: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించాల్సి ఉండగా కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీఓ సురేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరిగి సమావేశం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

మేడగడ్డ బ్యారేజీ పరిశీలన



మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి వద్దగల మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజీని ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆద్వర్యంలో జర్నలిస్టుల బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు యాదగిరి, కరుణాకర్, కృష్ణ రెడ్డి, ప్రవీణ్, అనంచిన్ని వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు నిరూపమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్గా ఉత్సవాలు

శాయంపేట : మండలంలోని మైలారం గ్రామ శివారులో గల కరిముల్లా సాబ్ దర్గా ఉత్సవాలు గురువారం రాత్రి అట్టహాసంగా జరిగాయి. గ్రామంలోని మహ్మద్ రఫీ ఇంటి నుంచి డప్పుచప్పుళ్ల మధ్య జెండాను దర్గా వద్దకు తీసుకెళ్లారు. ముస్లిం మత పెద్ద అబ్దుల్లా నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి ఏడాది నవంబర్ 9వ తేదీన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అక్బర్ పాషా తెలిపారు. దర్గా ప్రాంతంలో విద్యుత్ దీపాలు, త్రాగునీటి సౌకర్యం లేక పోవడంతో జనరేటర్ సహాయంతో హైమాస్ట్ లైట్లు, మినరల్ వాటర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి దర్గాకు వస్తున్న భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు రఫీ, యాకూబ్‌పాషా, అంకుష్, రహీం, దావత్, ఇస్మాయిల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నగదు స్వాధీనం

శాయంపేట : ఈ నెల 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పరకాల, హనుమకొండ ప్రధాన రహదారి కొత్తగట్టుసింగారం వద్ద ఎస్సై దేవేందర్ శుక్రవారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో వరంగల్ పట్టణానికి చెందిన భూపతి సుధాకర్ కారులో లక్ష రూపాయలు తీసుకొని హనుమకొండ నుంచి పరకాలకు వెళ్తున్నాడు. పోలీస్‌లు వాహనాన్ని తనిఖీ చేయగా ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఆధారాలు లేకుండా లక్ష రూపాయలు తీసుకొని వెళ్తున్న కారణంగా సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ డబ్బులను భూపాలపల్లి రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

యువకుడిపై దాడి

మహదేవపూర్: మండల కేంద్రానికి చెందిన కొత్తవడ్ల శివనందచారిపై శుక్రవారం ఇద్దరు యువకులు కర్రలతో దాడి చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలపిన వివరాల ప్రకారం శివనందచారి పూజారిగా పనిచేస్తున్నాడు. కుటుంబ గొడువల నేపథ్యంలో గోల్కొండ శివ, పాగే అనిల్ అనే ఇద్దరు యువకులు అటవీశాఖ నర్సరి ప్రాంతంలో కర్రలతో తలపై దాడి చేశారు. కాగా, స్థానికులు గమనించి శివనందచారిని మహదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. శినందచారి సోదారి సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి


రణధీర్ (ఫైల్)

రేగొండ: విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన రేగొండ మండలంలోని తిరుమల గిరి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మ్యాదరబోయిన రణధీర్ (22) మిర్చి చేనుకు నీరు పెట్టడానికి వైర్లు తగిలిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కరెంటు తీగ చేతికి తగిలి షాక్‌తో మృతి చెందినట్లు తెలిపారు. కాగా, ఈ సంఘటనపై మృతుడి బంధువులు, గ్రామస్తులు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. దీంతో సంఘటన స్థలానికి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి చేరుకుని బాధితులకు నచ్చజెప్పి ధర్నా విరమింపజేశాడు. మృతుడి తండ్రి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు


రేగొండ: మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్ రెడ్డి


మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న ఎస్సై శ్రీధర్

రేగొండ: ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రేపాక, పోచంపల్లి, లింగాల, రేపాకపల్లి, కోటంచ, మడ్తపల్లి, పొనగండ్ల గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఘర్షణలకు పాల్పడితే కేసుల పాలవుతారని, తద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్సై శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆకినపల్లి, ఇప్పలపల్లి, పోతుగల్లు, పెద్దకోమటిపల్లి, బంగ్లాపల్లి, గుడిపహాడ్, నర్సింగపూర్, వేములపల్లి గ్రామాల్లో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిబంధనలు పాటిస్తూ చట్టాన్ని గౌరవించాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్ , పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాడబలిజ గురుకులం ఏర్పాటు చేయాలి

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో వాడబలిజ మత్స్యకారుల గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర నాయకుడు తోట మల్లికార్జునరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అబ్బాయిగూడెం గ్రామంలో వాడబలిజ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం డ్రా దామోదర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మత్స్యకార కుటుంబాలకు ఏజెన్సీ ప్రాతంలో ఎస్టీలతో సమానంగా చెరువులు, కుంటలు గోదావరిలో వేసే చెప పిల్లలపై ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు వాడబలిజలకు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బీసీ బంధులో వాడబలిజకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. గగ్గూరి రమణయ్య, చింతూరి గాంధీ, తదితరులు ఉన్నారు.


నినాదాలు చేస్తున్న నాయకులు

బీఆర్‌ఎస్‌లో చేరిక


బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

చిట్యాల: మండలంలోని ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన కనుకుల శ్రీనివాస్, కనుకుల మహిపాల్, జగన్, కొత్తూరి భాస్కర్‌రెడ్డి శుక్రవారం స్థానిక సర్పంచ్ ఏలేటి సరోజన ఆద్వర్యంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గొర్రె సాగర్, నాయకులు కొత్తూరి రాజిరెడ్డి, లడ్డు రాజు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల దృష్టికి తీసుకురావాలి

మహాముత్తారం: ఎన్నికల ప్రవర్తన నియామావళి అమలులో ఉన్నందున ఎన్నికలు పూర్తి అయ్యే వరకు గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా ఫ్లయింగ్ స్క్వాడ్ దృష్టికి తీసుకురావాలని ఎస్సై సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లతో మండల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు మాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే తహసీల్దార్, మోడల్ కోడ్ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఏపీఓ కుమారస్వామి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్

బీజేపీలో పులువురు..


పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్‌రెడ్డి

కాటారం: మండలంలోని దేవరాంపల్లి, దంతలపల్లికి చెందిన పలువురు యువకులు శుక్రవారం బీజేపీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి బీజేపీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పర్తిరెడ్డి హనుమయ్య, ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, సర్పంచ్ దోమ రాహుల్, జిల్లాల శ్రీశైలం, బొడ్డు శివ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

సాక్షి నెట్‌వర్క్: పలు పార్టీల నాయకులు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని నవాబుపేట, ఏలేటి రామయ్యపల్లి, కైలాపూర్, చింతకుంట రామయ్యపల్లి గ్రామాలోల్లో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం చేపట్టారు. మొగుళ్లపల్లి మండలం పర్లపల్లిలో సర్పంచ్ జోరుక ప్రేమలత ఇంటింటా తిరుగతూ.. కారు గుర్తుకు ఓటు వేసి గండ్రవెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరారు. రేగొండ మండలంలోని మండలంలోని దమ్మన్నపేట, రాయపల్లి, కనిపర్తి, నాగుర్లపల్లి, రేపాకపల్లి, నరసింగపూర్, రేపాక, పోచంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ప్రజాదీవెన యాత్ర నిర్వహించారు. టేకుమట్ల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ కూర రాజిరెడ్డి కార్యకర్తలతో కలిసి గండ్ర సత్యనారాయణరావు గెలుపు కోసం గడపగడపకు ప్రచారం చేపట్టారు. కాటారం మండల కేంద్రంలో తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంఘం(టీఎస్ఎంవీఎస్) ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్‌నేత విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మంథనిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధు గెలుపు కోసం నేతకాని కులస్తులు ఐక్యమై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె) మండల పరిధిలోని పలు గ్రామాల్లో భద్రాచలం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోదెం వీరయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ములుగు జిల్లాకేంద్రంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లో ..


పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

మొగుళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన యువకులు వనం రాకేష్, వీణవంక సునీల్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వనం రాకేష్, మంగళపల్లి ప్రశాంత్, వనం రంజిత్ తదితరులు ఉన్నారు.

మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్

చిట్యాల: మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో ఇటీవల విద్యాదాఘాతంలో మృతి చెందిన కొంక శ్రీనివాస్‌రావు మృతికి కారణమైన అదే గ్రామానికి చెందిన కొటపాటి సాంబశివరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ దాసారపు వేణుచందర్ శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 6న గుంటూరుపల్లి శివారులో మన్నెం సీతయ్య పత్తి చేను వద్ద కొంక శ్రీనివాస్ మృతదేహం లభ్యం కాగా గ్రామస్తులు పోలీసులకు సమాచారం తెలిపారు. ఈ మేరకు ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి పందుల కోసం పెట్టిన విద్యుత్ కంచె తగిలి మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు విచారణ చేసిన పోలీసులు అదే గ్రామానికి చెందిన కొటపాటి సాంబశివరావు పంట రక్షణ కోసం అడవి పందుల భారినుంచి కాపాడుకునేందుకు బైండింగ్‌వైర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సప్లై ఇచ్చాడు. దీంతో కాలకృత్యాల కోసం అటుగా వెళ్లిన కొంక శ్రీనివాస్‌రావుకు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఇది గమనించిన సాంబశివరావు భయంతో మృతదేహన్ని మన్నేం సీతయ్య చేనులో పడేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయం రెండు రోజులగా ఎవరికి తెలువకుండా దాచి పెట్టడంతో పాటు అతని మృతికి కారణకుడైనా సాంబశివరావుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. పంటల రక్షణకు అడవి పందుల కోసం విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిదని రైతులు అలాంటివి పెట్టవద్దని సీఐ వేణుచందర్ అన్నారు. ఒకవేళ ఎవరైనా విద్యుత్ తీగలు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జంగిలి రమేష్, పోలీస్ సిబ్బంది సురేందర్, రంజిత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


అరెస్టు చూపుతున్న పోలీసులు

బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి


నినాదాలు చేస్తున్న బీసీ సంఘం నాయకులు

మల్హర్: వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. మండలంలోని కొయ్యూరు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మయ్య మాట్లాడుతూ.. తెలంగాణలో 56 శాతం ఉన్న బీసీ జనాభాకు రాజకీయపరంగా చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్లు లేవని, ఉద్యోగ పరంగా, విద్యపరంగా చాలా వెనకపడ్డామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ, నాయకులు రాంబాబు, తిరుపతి, కూమరస్వామి, సురేష్, బాపు, చంద్రచారి, బ్రహ్మాచారి, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా..


భూపాలపలల్లి రూరల్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న కీర్తిరెడ్డి


మొగుళ్లపల్లిలో చిన్నారిని ఎత్తుకున్న కీర్తిరెడ్డి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: మీ ఇంటి ఆడబిడ్డగా తనకు ఓటేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా అని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని 15వ వార్డు కాకతీయ కాలనీ, బ్యారెక్స్ ఎండీ క్వార్టర్స్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆస్తులను కాపాడుకోవడానికి చేతిగుర్తు మీద గెలిచి కారులోకి వెళ్లిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గండ్ర సత్యనారాయణరావు ఎప్పుడు ఏ గుర్తుపై వస్తాడో అతనికే తెలవదని ఎద్దేవ చేశారు. కమలం పువ్వుకు ఓటేసి గెలిపిస్తే భూపాలపల్లికి ఇంజనీరింగ్ కాలేజీతో పాటు, రైల్వే కనెక్టివిటీ తెప్పిస్తామని హామీఇచ్చారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు యుగేందర్, అర్బన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ రేగళ్ల రవీందర్, నాయకులు ఊనగొండ రామకృష్ణ, మండల రఘునాథ్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డి, కొరె సుధాకర్, కృష్ణకాంత్, ఊరటి మునీందర్, కరివేద మనోహర్, భాస్కర్, లోకేష్, బోరం రాజయ్య, రాజ్ కుమార్, మహిళా జిల్లా అధ్యక్షురాల సత్యవతి పాలొన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంతో పాటు అంకుషాపూర్ గ్రామంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తిరెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం అంకుషాపూర్ గ్రామలు యువకులు బీజేపీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చదువు రామచంద్రారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, అన్నం శ్రీనివాస్, దొంగల రాజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కీర్తిరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలి

రేగొండ: బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

పేదింటి ఆడబిడ్డను ఆదరించండి


మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్, పక్కన బడే నాగజ్యోతి


ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు

- మంత్రి సత్యవతి రాథోడ్

ములుగు: పేదింటి ఆడబిడ్డ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని ఆదరించి గెలిపిస్తే ములుగు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లా ఇన్‌చార్జ్, మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం బడే నాగజ్యోతి నామినేషన్ ప్రక్రియకు మంత్రి హాజరయ్యారు. అనంతరం మీడియా సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ములుగుపై ప్రేమతో సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క ఎక్కడోడెక్కడో నాయకులను ఇక్కడకు తీసుకుని వచ్చి డబ్బుల మూటను పంచుతున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. అనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ.. తన తండ్రి ప్రభాకర్, తండ్రి సమానులు సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో తనకు ఎమ్మెల్యే టిక్కెట్ వచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ తనకు మాత్రమే ఇవ్వలేదని నియోజకవర్గ ప్రజలకు అందరికి ఇచ్చినట్లుగా భావించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

నాగజ్యోతి నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు మద్దతు దారులు భారీగా తరలివచ్చారు. దీంతో ములుగు జిల్లా గులాబీ మయంగా మారింది. గట్టమ్మ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి హాజరయి కార్యకర్తల్లో జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సాంబారి సమ్మారావు రోడ్డు భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, జెడ్పీటీసీ సకినాల భవాని పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం

- ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క


గోవిందరావుపేట: ముస్లింలతో ఎమ్మెల్యే సీతక్క

గోవిందరావుపేట: కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం జరుగుందని ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి సీతక్క అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అధ్యక్షతన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు జెట్టి సోమయ్య, తేళ్ల హరిప్రసాద్, పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో రాఘవపట్నం, గోవిందరావుపేట, చల్వాయి, పస్రా, బుస్సాపూర్, మొద్దులగూడెం గ్రామాల నుంచి వచ్చిన మొత్తం 70 మంది మైనారిటీలు కాంగ్రెస్‌లో చేరగా సీతక్క పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పలు పార్టీల నుంచి వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. ఈ కార్యాక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

ములుగు: బీఆర్ఎస్ పార్టీకి చెందిన ములుగు వార్డు సభ్యుడు, మాజీ నీటి సంఘం చైర్మన్ బైకాని ఐలయ్య, బండారుపల్లి ఉప సర్పంచ్ దొంగరి మహేందర్, వార్డు సభ్యుడు దొంగరి రాజేందర్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు శుక్రవారం వారికి సీతక్క పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, పట్టణ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి, గందె శ్రీను, ఓంప్రకాష్, జంజిరాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.